మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల పోలింగ్ స్టేషనల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం మండలంలోని సుబ్బారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలను రెవెన్యూ డివిజనల్ అధికారి చెన్నయ్య పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయని వెంకటయ్య, రమేష్ పాల్గొన్నారు.

అర్హులైన వారికి బీసీ బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

అర్హులైన వారికి లక్ష రూపాయల బీసీ బంధు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రతి గ్రామంలోనూ 20 నుండి 30 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పుడు మాత్రం గ్రామానికి ఒకరికి లేదా ఇద్దరికీ బీసీ బంధు ఇస్తున్నారని తెలిపారు. అది కూడా అధికార పార్టీకి చెందిన వారికే అందేలా చూస్తున్నారని మండిపడ్డారు .నిజమైన వారికి లక్ష రూపాయల బిసి బందు ఇవ్వాలని లేనియెడల లబ్దిదారులతో కలిసి అందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



- గిరిజన పంచాయతీలకు కొత్త భవనాలేవి..?
- ఇంత వరకు ఎక్కడ ప్రారంభించని పనులు
- ఫిబ్రవరి 10 ఎస్టీఎస్‌డీఎఫ్ నుంచి రూ.21.40కోట్ల నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

తండాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించి అభివృద్ధికి బాటలు వేస్తామని, పాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నూతన భవనాలను మంజూరు చేసి ఆరు నెలలో పూర్తి చేస్తామని మని ప్రకటించింది. ఇంతవరకు ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు.

నిధుల్లేవు.. నిర్మాణాల్లేవు..!

నవతెలంగాణ-పెద్దవూర

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 107 గిరిజన గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు సమకూరుస్తూ ఫిబ్రవరి 10 తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో పంచాయతీ భవనానికి రూ.20లక్షల చొప్పున మొత్తం 20.40కోట్ల రూపాయలు విడుదల చేసి వెంటనే టెండర్లు వేసి పూర్తిచేయాలని ప్రకటన చేసింది. ఇప్పటికి నెలలు గడిచినా ఇంత వరకు ఎలాంటి పనులు చేపట్టలేదు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం1,216 నూతన ఎస్టీ గ్రామ పంచాయతీలకు శాశ్వత పాలకవర్గ భవనాలను మంజూరు చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్టీఎస్‌డీఎఫ్) నుంచి మొత్తం రూ.243.20 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్టు ఉత్తర్వులు కూడా జారీ చేసింది.కానీ పనులు ఇంతవరకు ప్రారంభం గాక ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 107 ఎస్టీ గ్రామాలకు పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి.ఇందుకోసం 21.40 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.నల్లగొండ జిల్లాలో 48, సూర్యాపేటలో 35, యాదాద్రి భువనగిరి జిల్లాలో 24 ఎస్టీ గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు అన్నీ ఒకే తరహా నమూనాతో ఏర్పాటుచేయాలని పంచాయతీరాజ్ విభాగానికి ఆదేశాల ఇచ్చారు.

మండలాల వారీగా పరిశీలిస్తే

నల్లగొండ జిల్లాలో కొండమల్లేపల్లిలో 9, తిరుమలగిరి(సాగర్)లో 8, దేవరకొండలో 5, చందంపేట, దామరచర్ల, మిర్యాలగూడల్లో 4 చొప్పున, నేరేడుగొమ్ములో 3, చింతపల్లి, నాంపల్లి, పీఏపల్లి, త్రిపురారంలో 2 చొప్పున, పెద్దవూర, గుర్రంపోడు, డిండి మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 48 ఎస్టీ గ్రామాలకు భవనాలు, సూర్యాపేట జిల్లాలో 35 మంజూరవగా.. తిరుమలగిరిలో 5, ఆత్మకూర్(ఎస్), చివ్వెంల, తుంగతుర్తిలో 4 చొప్పున, మోతె, మఠంపల్లిలో 3 చొప్పున, నూతనకల్, మద్దిరాల, అనంతగిరిలో 2 చొప్పున, సూర్యాపేట, జాజిరెడ్డిగూడెం, పాలకవీడు, నేరేడుచర్ల, పెన్‌పహాడ్, మేళ్లచెర్వులో ఒక్కొక్కటి చొప్పున భవనాలు మంజూరయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో తుర్కపల్లి, బొమ్మలరామారంలో 6 చొప్పున, నారాయణపురం, బీబీనగర్‌లో 4 చొప్పున, ఆలేరు, చౌటుప్పల్, రాజపేట, యాదగిరిగుట్టలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 24 ఎస్టీ గ్రామాలకు పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. కానీ నిర్మాణ పనులు ఇప్పటికి ప్రారంభించలేదు. ప్రభుత్వం ప్రకటనలకే తప్ప వాటిని అమలు చేయడం లో పూర్తిగా విఫలమయిందని విమర్శలు వస్తున్నాయి. దీంతో శిదిలావస్థ భవనాలలో కనీస వసతులు లేక శిదిలావస్థ భవనాల్లో ఏర్పాటు చేశారు.త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది.దీంతో పాటు ఎన్నికల కోడ్ అమలయ్యే అవకాశం ఉంది. కోడ్ సమయంలో అభివృద్ధి పనులు చేసేందుకు వీలుండదని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇక నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలపనులు ఎప్పుడు ప్రారంభిస్తారో వేచి చూడాల్సిందే.



కేంద్ర ప్రభుత్వ విధానాలపై...

సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జరిగే నిరసనలు

- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరంచేసిన బీజేపీ
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య

నవతెలంగాణ - భువనగిరి

ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల వాగ్దానాలను పక్కదో పట్టించడానికి మతం, ప్రాంతాలను వాడుకుంటూ రెండోసారి తన అధికారాన్ని నిలబెట్టుకుందన్నారు. మళ్లీ ఎన్నికల్లో గెలవడానికి అనేక వాగ్దానాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వల్ల ప్రజలపై తీవ్ర భారం పడిందన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని 2014 ఎన్నికల్లో మోడీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు.ఏడాదికి కనీసం రెండు లక్షలు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. పైగా నాలుగేళ్లలో కోటి 50 లక్షల మంది కార్మికులు ఉద్యోగాలను కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. లాభాల్లో నడుస్తున్న అనేక పబ్లిక్ సెక్టార్స్ ఓడరేవులు, విమానయాన సంస్థలు రైల్వే సంస్థలు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తనకు అనుకూలంగా ఉన్నవారికి కారు చౌకగా కట్టబెట్టినట్టు తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మోడీ ప్రభుత్వం మూడింతలు పెంచగా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను రోడ్డున పడేసే పరిస్థితి తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఈ బీజేపీ అధికారంలోకి వస్తే సామాన్యులు మధ్యతరగతి వారు బతకలేని పరిస్థితి దాపురిస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి బీజేపీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ ,కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి ,దాసరి పాండు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ప్రభుత్వం అండ

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక కేసీగుప్తా సెంటర్‌లో గల కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం భవనాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.భవనం మొత్తం శిథిలావస్థకు చేరిందని, దీనిస్థానంలో నూతన భవనం నిర్మాణం అవసరమని గుర్తించామని తెలిపారు. ఈ భవన నిర్మాణ స్థానంలో నూతన భవనానికి త్వరలో రూ.3 కోట్ల మేర నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ఎలుగూరి గోవిందు, ప్రధాన కార్యదర్శి గుణగంటి కృష్ణ, కోశాధికారి కక్కిరేణి సత్యనారాయణ, డైరెక్టర్లు కప్పల శశిరేఖ, పొడిశెట్టి వెంకన్న, బొమ్మగాని చిన్న మారయ్య ,అయితగాని జనార్దన్, కక్కిరేణి నాగయ్య, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, పల్సా వెంకన్న, రాపర్తి సత్తయ్య, రాపర్తి సైదులు, గుండుగోని శీను, అనంతుల నాగరాజు, నర్సింగ్ మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలను రైతులకు సకాలంలో అందజేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

వ్యవసాయ రుణాలను రైతులకు సకాలంలో అందజేయాలని,తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించిన తర్వాత కొత్త రుణాలు ఇవ్వడం లేదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ ఆరోపించారు.మంగళవారం కర్రీ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని కోరుతూ నేరేడుచర్ల ఎస్బీఐ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం రూ.లక్ష మాఫీ ప్రకటించిన తర్వాత మళ్లీ కొత్త రుణాలు తీసుకోమని ప్రభుత్వం సందేశమిచ్చినా కానీ బ్యాంకు వారు కొత్త పంటరుణాలు ఇవ్వడం లేదని, మీరు రెగ్యులర్ గా వడ్డీ కట్టలేదనే సాకు చూపుతూ ఎకరాని ఒక్కంటికి రూ.70 వేలివ్వాలని రైతులు కోరగా బ్యాంకర్స్ రూ.25 వేల నుండి రూ.30 వేలిస్తామని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. బ్యాంకు వారు పరిశీలించి కొత్తరుణాలిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర రామస్వామి, మండల అధ్యక్షులు తకెళ్ళ నాగార్జున, కొంతమంది రైతులు పాల్గొన్నారు.



ప్రజలను చైతన్యం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ- నకిరేకల్

ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారినీ చైతన్యం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల పట్టణ కమిటీ సమావేశం మర్రి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ చైతన్యం పరిచే విధంగా ఈనెల 1 నుండి10 వరకు మండల కేంద్రాలలో నిరసన లు చేపట్టాలని పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితులు నెలకొందన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోవడం తో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని చెప్పారు. ఈనెల 17 న తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు బహు రోజు ఇందిరా చిన్న బోయిన నాగమణి మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య ఎరకలి అంజయ్య ఆదిరాల దుర్గారావు అక్కెనపల్లి సైదులు ఉంటే పాక కృష్ణ ఏర్పుల తాజేశ్వర్ పన్నాల శశికళ కాదగోని అంజయ్య గంధ మల్ల బాలస్వామి పరమేష్ నాగార్జున బిక్షం రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ క్రీడల దినోత్సవం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలో మంగళవారం , జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్ క్లబ్ అధ్యక్షులు నాగయ్య ఆధ్వర్యంలోజాతీయ దినోత్సవం నిర్వహించారు. భారతదేశానికి ఒలంపిక్ క్రీడలలో కీర్తిపతాకాన్ని ఎగరవేసిన ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో హాకీ కోచ్ మురళి , ఫ్రెండ్స్ క్లబ్ కోశాధికారి బొమ్మల మల్లేష్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, దళపతి, పూల కళ్యాణ్, చంద్రకుమార్, మెరుగు బాను ప్రసాద్, వట్టపు మాధవ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ అర్‌వి.కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



రానున్న ఎన్నికలలో ఓటర్ గుర్తింపు కార్డు ఉంటేనే ఓటు హక్కు కలిగి ఉంటారని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అన్నారు. మంగళ వారం నల్గొండ పట్టణం లోని ఇండోర్ స్టేడియం లో యువ క్రీడా కారులకు స్వీప్ కార్యక్రమం కింద ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని,ఓటర్ గా నమోదు కానీ వారు నమోదు కు ఆన్లైన్ ద్వారా కాని అన్ని పోలింగ్ బూత్ లలో బి.ఎల్. ఓ ల ద్వారా ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓటర్ గా నమోదు అయిన వారికి ఫోటో ఓటర్ గుర్తింపు ఎపిక్ కార్డ్ అంద చేయడం జరుగుతుందని అన్నారు.యువ క్రీడాకారులు తమ తల్లి దండ్రులకు, బంధువులకు,తమ అన్న దమ్ములు, అక్కా చెల్లెలు అందరికీ ఓటు ప్రాధాన్యత ను వివరించి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కునేలా అవగాహన కలిగించాలని అన్నారు.దేశ స్థాయిలో ప్రఖ్యాత క్రికెట్ క్రీడా కారుడు సచిన్ టెండూల్కర్ ను ఎన్నికల సంఘం ఓటర్ చైత్యన కార్యక్రమం పై ఐకాన్ గా వ్యవహరిస్తారని,జిల్లాలో జాతీయ కబడ్డీ క్రీడాకారిణి షేక్ నౌషీన్ ఐకాన్ గా అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పి.సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,అర్డిఓ రవి,డిఈ ఓ బిక్ష పతి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చలో మైదాన్‌ను ప్రారంభించిన డీసీపీ

నవతెలంగాణ - భువనగిరి

మేజర్ ధ్యాన్ చాంద్ జన్మ దినంపురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మైదానం, భువనగిరి నందు 'చలో మైదాన్ కార్యక్రమాన్ని మంగళవారం డీసీపీ రాజేష్ చంద్ర, జిల్లా అడిషినల్ కలెక్టర్ వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు ఆడడం వలన ఏకాగ్రత యూనిటీ టీం వర్క్, మంచి ఆరోగ్యంతో పాటు ఒక స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. క్రీడలతోటి ఉద్యోగ రిజర్వేషన్లు పొందవచ్చునని తెలిపారు.జిల్లా యువజన మరియు క్రీడా అధికారి ధనుంజయ మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడల ప్రాముఖ్యత ఉద్యోగ అవకాశాలను వివరించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య ఎంపీపీ నరాల నిర్మల జ్యోతి, జిల్లా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రజిని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, డాక్టర్ స్టాలిన్ బాబు, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ నాతి కృష్ణమూర్తి, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కోనేటి గోపాల్, కబడ్డీ అసోసియేషన్ పులా నాగయ్య, తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ గుర్రం కృష్ణ పాల్గొన్నారు.



ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాలలో 92వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు చేసిన పరిస్థితుల్లో లేరని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టు డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్ , జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కి వినతి పత్రం అందజేసి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి అర్హత కలిగిన ఉపాధ్యాయులను పదోన్నతుల ద్వారా ఉన్నత స్థానాలకు పంపాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆరే

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- 2 కోట్ల 10 లక్షల తో సబ్ మార్కెట్ శంకుస్థాపన

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని మాండ్ర గ్రామంలో రూ. 210 లక్షలతో నిర్మించనున్న సబ్ మార్కెట్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు, రూ. 82.50 లక్షలతో నిర్మించనున్న నార్కట్ పల్లి - మాంద్ర వయా చౌటబాయి బిటి రోడ్డు మరమత్తు పనులకు మంగళవారం జడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లని విధంగా సంక్షేమపథకాలు రాష్ట్రంలో అమలు జరుగుతుండగా దేశం అనుసరిస్తుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌వి అన్ని అబద్ధాలే -జెడ్పీచైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లనుకాంగ్రెస్ పార్టీ కాఫీ కొట్టి అవే పథకాలను పెంచి అమలు చేస్తామని అన్ని అబద్ధాలు చెబుతున్నారని వారు చెప్పే మాటలు అమలు అయ్యేవి కావు అని జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రత్యేక కృషితో నిధులు తీసుకొచ్చా-ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ముఖ్యమంత్రి దగ్గర ప్రత్యేక చొరవ చూపి ఏ నియోజకవర్గంలో లేనివిధంగా నిధులు తీసుకొచ్చానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. తనను గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు.అంతకుముందు నార్కట్ పల్లి నుంచి మాంద్రా వరకు బైకు ర్యాలీ. . బైక్ లతో ర్యాలీగా మాంద్ర గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. బృందం చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మెన్‌ఆది మల్ల యాదయ్య ,గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి , రైతు బందు మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి , బ్రాహ్మణ వెల్లంల ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బోడ యల్లమ్మ శ్రీను , గ్రామ పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు పూర్వ విద్యార్థులు కుర్చీలు బహూకరణ

నవతెలంగాణ-త్రిపురారం

మండలపరిధిలోని నీలాయిగూడెం గ్రామపంచాయతీలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల కు1999-2000 సంవత్సర 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలకు రూ.12 వేల విలువగల కుర్చీలను పాఠశాలకు బహూకరించారు.అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పాఠశాల అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు.మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థికి రూ.5వేలు, రెండవ ర్యాంకు వచ్చిన విద్యార్థినికి రూ.3వేలు, మూడవ ర్యాంకు వచ్చిన విద్యార్థికి రూ.2 వేలిస్తానని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు గోపినాయక్, మొండె వెంకట్, యండి ఆజ్మత్‌ఖాన్,సోమయ్య,ఎం.అరుణ, షేక్‌పాషా, ఆవిరింఢ్ల వీరయ్య,పామోజు సైదయ్యచారి, రేపూరి దశరథ,దనావత్ వెంకటేశ్వర్లు, ఎర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.5వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తొండలవాయ్ గ్రామానికి చెందిన చింత గాండయ్య అనారోగ్యంతో మంగళవారం మరణించగా వారి మృతదేహం వద్దగ్రామ యువజన నాయకుడు బింగి మహేష్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి కొండయ్య మాజీ సర్పంచ్ కుశల్ రెడ్డి చింత శరత్ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు..

అంగన్వాడీల వేతనాల పెంపు కోసం..

సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మె

- కలెక్టర్ ,డీడబ్ల్యుఓలకు సమ్మె నోటీసులు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



అంగన్వాడీ టీచర్లు ఆయాలకు పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం 26,000 అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని సీఐటీయూరాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఏఐటియుసి ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ,జిల్లా సంక్షేమ అధికారి లకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల పోరాటాల వలన మంత్రి సత్యవతి రాథోడ్ కార్మిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి 21 డిమాండ్లకు గాను ఐదు మాత్రమే అమలు చేస్తామని సర్క్యులర్ ఇచ్చారని ప్రధానమైన కనీస వేతనం అమలు విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో సీఐటీయూ, ఏఐటీయూసీ సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు .దశలవారీగా సెప్టెంబర్ 11 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం స్పందించని ఎడల తదుపరి నిరవధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందన్నారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, సిడిపిఓ లకు సమ్మె నోటీసులు ఇవ్వాలని విస్తృతంగా కరపత్రాల పంపిణీ, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రమీల, నల్లగొండ ప్రాజెక్టు నాయకులు పాతూరి లక్ష్మి, బొంత రత్నకుమారి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి సంబంధించి విచారణ జరిపించాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఇంటర్ విద్యార్థిని ఎస్ఎల్బీసీ గురుకుల పాఠశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్యకు యత్నించిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కర్ణన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో గల గంధం వారి గూడ గురుకుల ఎస్సీ ఇంటర్ కాలేజీ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గురుకుల కాలేజీ భవనం పై నుండి కిందికి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం తో అమ్మాయి కాలు విరిగినది, తలకు ఫ్రాక్చర్ అయి పండ్లు విరిగి ప్రాణాపాయ స్థితిలో హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నదని తెలిపారు. దీనికి గల కారణాలు సమగ్రంగా పరిశీలించాల్సి ఉందన్నారు. ఇటీవల కాలంలో గురుకుల కాలేజీలో అనేక సంఘటనలు జరుగుతున్నవి. కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుందని,అమ్మాయి కాలేజీ భవనం నుండి దూకిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపైన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా, మెరుగైన వైద్యం అందించి అమ్మాయి ప్రాణాలను కాపాడాలని కోరారు.

విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎస్సీ గురుకుల కళాశాలలో విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ లో గల ఎస్సీ గురుకుల పాఠశాలకు సంబంధించిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటనపై మంగళవారం విలేకరుల తో మాట్లాడారు. ఆర్‌సీఓ పర్యావేక్షణ సక్రమంగా లేకపోవడం తోనే ఎస్సీ గురుకులాల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని, విషయంపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల హుజూర్ నగర్ ఇవాళ నల్లగొండ, గతంలో దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతుంటే సంబంధిత గురుకులాల ఆర్సివోలు ఏమి పట్టనట్టు వ్యవహరించడం దారినమని పేర్కొన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్,కోర్ర సైదా నాయక్, బుడిగ వేంకటేష్, కోరె రమేష్, రవిందర్, జగన్, సాయికుమార్, సంపత్, వీరన్న, స్వామి, చంద్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- మునుగోడు

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు ప్రభుత్వం స్పందించి 18 వేల వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఏ ఎన్ఎం జిఎన్ఎం పోస్టులో ఆశలకు ప్రమోషన్, ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య , చండూరు మండల కన్వీనర్ జెరిపోతుల ధనంజయ, మండల నాయకులు యాసరాని వీరయ్య,ఆశాయూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రమావత్ కవిత, జిల్లా నాయకురాలు జంపాల వసంత, ఏర్పుల పద్మ, ఎం సునీత, ఎదుళ్ళ కవిత, కోరే లలిత, అరుణ యాదమ్మ, మమత, సైదా బేగం విజయమ్మ దుర్గమ్మ అరుణ ,కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : ఆశ్యావర్కర్స్ కు కనీస వేతనం 18000 నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో నలగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ, ఆశ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్షులు టి. పార్వతమ్మ, గాదరి పూలమ్మ నిర్మల, బిక్షవమ్మా ఎల్లమ్మ , మల్లేశ్వరి, శైలజ,రేణుక, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండవర్ణాల సంక్షేమమే ప్రభుత్వలక్ష్యం

నవతెలంగాణ-దేవరకొండ



సబ్బండవర్ణాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్అన్నారు. మంగళవారం దేవరకొండ నియోజకవర్గానికి చెందిన రజకులు 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కులవృత్తులను అందుకునేందు ప్రభుత్వం కృషి చేస్తుంది అనితెలిపారు. ప్రజాదేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు అవుతున్నా యన్నారు . ప్రతిరజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రజకులకు దేవరకొండ పట్టణంలో దోబీగేట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రజక భవనం నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో



వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉద్యోగ సంఘాలు చెప్తున్నాయన్నారు.వాటన్నంటిని ప్రభుత్వం ఏకకాలంలో డీఎస్సీ నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం 5,089 పోస్టులకు డీఎస్సీ వేస్తామని ప్రకటించడం సరికాదన్నారు.పదోన్నతుల ద్వారా ఖాళీ అయ్యే పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారానే భర్తీ చేయాలన్నారు.అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడలన్నారు.వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,జిల్లా ఉపాధ్యక్షులు బాబునాయక్, జిల్లా కమిటీ సభ్యులు పల్లా భిక్షం,నాయకులు పాషా, ఆశీర్వాదం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌షాప్‌లో 14 రకాల సరుకులు ఇవ్వాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్


రేషన్ షాప్‌ల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ షాప్ ల ద్వారా 14 రకాల సబ్సిడీ సరుకులను సరఫరా చేయాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో ఏఎస్ఓ విజయకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో పేద ప్రజలు కనీసం మూడు పూటలా భోజనానికి నోచుకోలేక పోతున్నారని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులు సరఫరా చేయాలని కేరళలో ఇచ్చిన విధంగా తెలంగాణలో కూడా సబ్సిడీకి నిత్యవసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, సహాయ కార్యదర్శి జిట్టా సరోజ, ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి పాల్గొన్నారు.



బాల్య వివాహాలు,భ్రూణహత్యలను అరికట్టాలి

నవతెలంగాణ- మునుగోడు

గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఆడబిడ్డకూ 18 ఏండ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలని కిష్టాపురం సర్పంచ్ నందిపాటి రాధా రమేష్ కోరారు. మంగళవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశంను ఆ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం ద్వారా చేసిన ఆడబిడ్డకు బలహీనత ఏర్పడి పుట్టబోయే బిడ్డ కూడా బలహీనంగానే జన్మిస్తుందన్నారు. తల్లి బిడ్డకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు . బాలికలపై లౌంగిక వేధింపులకు పాలు పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సరస్వతి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు , పంచాయతీ కార్యదర్శి చిలువేరు వెంకటేశ్వర్లు , ఆశా కార్యకర్త, అంగన్వాడి కార్యకర్తలు , బాలలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు .





ఆశా వర్కర్లకు పారితోషికం రూ.18వేలు ఇవ్వాలి

- ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఆశావర్కర్లు ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆశావర్కర్లతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని విమర్శించారు.వారికి కనీసవేతనం రూ.18వేలివ్వాలని డిమాండ్ చేశారు. పనిభారం తగ్గించాలని కోరారు. పారితోషికం లేని అదనపు పనులను ఆశావర్కర్లతో చేయించొద్దన్నారు.టీబీ స్ఫుటము డబ్బాలను ఆశాలతో మోయించకూడదని చెప్పారు.టీబీ, లెప్రసీ, కంటి వెలుగు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.జాబ్ కార్డులు విడుదల చేయాలని కోరారు.ఆరునెలల పెండింగ్ పీఆర్సీబిల్లులను వెంటనే చెల్లించాలని, 32 రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వమే ప్రింట్ చేసి ఇవ్వాలని, ఐదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్ నాణ్యతతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతి సెలవులపై సర్క్యులర్ ను జారీ చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి వారి న్యాయమైన కోరికలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు దయానంద్, రొండి శ్రీనివాస్, పాపా నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

31న సాధారణ సమావేశం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఈనెల 31న ఉదయం 11 గంటలకు మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



కాసాని ఈశ్వర్ యువతకు ఆదర్శం

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి కాసాని ఈశ్వర్ ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈశ్వర్ 13వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఉన్న స్తూపం వద్ద ఈశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి యువజన సమస్యలపై పోరాడుతున్న ఈశ్వర్ ను రాజకీయ గుండాలు 2010 సంవత్సరంలో అతి కిరాతకంగా అంతమొందిం చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈశ్వర్ ను భౌతికంగా దూరం చేశారు తప్ప అతని ఆశయాలను దూరం చేయలేరని అన్నారు. ఈశ్వర్ జీవితం విద్యార్థి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ తల్లిదండ్రులు కాసాని సత్తయ్య, మంగమ్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, పుల్లెంల శ్రీకార్, సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, గండమళ్ళ రాములు, జంజిరాల ఉమా, దొంగరి వెంకన్న, గడగోజి శ్రీనివాస్ చారి, ఉయ్యాల శంకర్, నాగరాజు, రోట్టెల జానయ్య ఎశబోయిన పరశురాం, శ్రవణ్, శ్రీను,నాగయ్య వెంకన్న ,రాజు,కిరణ్, సతీష్, రాము,రాజేష్,గణేష్, శ్రీకాంత్,మహేష్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా డీవైఎఫ్ఐ మండల మాజీ కార్యదర్శి కాసాని ఈశ్వర్ ఆశయాలను సాధించాలని యువతకు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈశ్వర్ 13వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఈశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు నన్నూరి వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, , నల్గొండ పట్టణ అధ్యక్షులు పాలాది కార్తీక్, తిప్పర్తి మండల ఉపాధ్యక్షులు ఎండి. షరీఫ్, నాయకులు నాగయ్య, కిరణ్, సైదులు, యువరాజ్, సాయి చౌహన్, యాదగిరి, సురేష్, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.



తండావాసుల దాహార్తిని తీర్చిన బుసిరెడ్డి ఫౌండేషన్

- రూ.2లక్షలతో బోరు వేయించిన పాండు రంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం,గేమ్యానాయక్ తండా గ్రామంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, వైష్ణవి కన్‌స్ట్రక్షన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండురంగారెడ్డి మండలంలోని గేమ్యానాయక్‌తండాలో బోరులేక, తాగునీళ్ల లేక కనీసం వాడుకునేందుకు కూడా నీళ్లలేని పరిస్థితి నెలకొంది.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బుసిరెడ్డి పాండు రంగారెడ్డి సోమవారం రూ.2లక్షలతో బోరు వేసి తండా ప్రజలకు బాసటగా నిలిచారు.గ్రామ సర్పంచ్ వున్నప్పటికీ, పంచాయతీలకు నిధులు రాక గేమ్యానాయక్‌తండాలో తాగునీటి సమస్య తలెత్తింది.పాండు రంగారెడ్డి తండా ప్రజల దాహార్తిని తీర్చడంతో ప్రజలు బుసిరెడ్డి పాండురంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

షాపు ముందు పెట్టిన స్కూటీ మాయం

- అపహరించిన దుండగులు

నవతెలంగాణ-పెద్దవూర

షాపు ముందు పెట్టిన స్కూటీని దుండగులు అపహరించిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది.మండలంలోని నాయినవానికుంట గ్రామానికి చెందిన మేకల పవన్ కుమార్ నాయినవాని కుంటస్టేజీ వద్ద హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం వారం రాత్రి నాగార్జునసాగర్- హైదరాబాద్ జాతీయ రహదాపై పెద్దవూర మండలం నాయినవానికుంట స్టేజీ కూల్‌డ్రింక్ షాపు ముందు టీఎస్‌ఓ..5ఎఫ్ఎం 2437నెంబరు గల స్కూటీ పెట్టి షాపులో పడుకున్నారు.ఉదయం లేచి చూడగా స్కూటీ కనబడలేదు.దీంతో బాధితుడు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

శ్రీకృష్ణవేణి పాఠశాలలో ద్యాన్‌చంద్ జయంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని. ఎల్లారెడ్డిగూడెం శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు పద్మభూషణ్ ధ్యాన్ చంద్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. . ఈ సందర్భంగా. జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్ చంద్ కెప్టెన్సీలో భారతదేశానికి ఒలంపిక్స్‌లో బంగారు పథకాల పంట పండిందన్నారు. వారి యొక్క కాలాన్ని భారతదేశ హాకీ కి స్వర్ణ యుగంగా కొనియాడారు.ఈ సందర్భంగా పి ఈ టి కోటేశ్వరుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మట్ట చెన్నయ్య గౌడ్ చైర్మన్ మట్ట సబిత ,నరేందర్ రెడ్డి, కోటేశ్వరి రాములు తదితరులు పాల్గొన్నారు .

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు 30 శాతం పీఆర్‌సీని పెంచి ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గోసంగి ధన శేఖర్, రాయరాల వసంత, తిండిపోలు సంధ్యారాణి, ఎస్కే లతీఫ్, బందేల మల్లిక, సిరిపంజి రాధ, చీటూరి నిర్మల, వీర్ల సాయి, వరికుప్పల జానకమ్మ పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులను పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండలపరిధిలోని చింతచెట్టుతండా గ్రామంలో ఎంపీపీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న అండర్‌డ్రయినేజీ నిర్మాణపనులను మంగళవారం ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండ మల్లేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, శంకర్,రవి,నాగు, రాజు, హనుమంతు, మాన,సురేష్, చందర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాల పుస్తకాల పంపిణీ అభినందనీయం

నవతెలంగాణ-చివ్వెంల

అస్థిత్వం ఎన్ జీవో, అక్షర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సూర్యాపేట మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ పద్మ, 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినవ్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా చివ్వెంల మండలపరిధిలోని కుడకుడఉన్నత పాఠశాలలో అస్థిత్వం ఎన్జీవో హైదరాబాద్, అక్షర ఫౌండేషన్ సూర్యా పేట ఆధ్వర్యంలో 34 పాఠశాలలకు గ్రంథాలయాల పుస్తకాలు పంపిణీ చేశారు.తెలుగు తల్లి చిత్రపటానికి పూల మాలలేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో లైబ్రరీల ఏర్పాటుకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, బత్తుల దామోదర్ రెడ్డి, రుద్రంగి కాళిదాసు,వివిధ పాఠశాలల హెచ్ఎంలు రమణ, ఉప్పలమ్మ, కాసర్ల వీరారెడ్డి, గుగులోతు విమల, ప్రశాంతి, ప్రమీల, నాగయ్య, నారాయణ రెడ్డి, కవిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

షీటీమ్, సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

నవతెలంగాణ-కోదాడరూరల్

షీ టీమ్స్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన అవసరమని పట్టణ ఎస్సై రామాంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల, ఎమ్మెస్ నర్సింగ్ కళాశాలలో సీఐ రాము సహకారంతో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు,మహిళలకు భద్రత రక్షణ, రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఏఎస్సై మల్లేష్ ,సూర్యాపేట షీ టీం హెడ్ కానిస్టేబుల్ జాఫర్, భరోసా సెంటర్ లీగల్ అడ్వయిజరు ఉష, కిట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, ఎంఎస్ నర్సింగ్ కాలేజీ సీఈఓ శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ హుస్సేన్, సిబ్బంది, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య చారి, కృష్ణ, గురులింగం విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నూతన కలెక్టరేట్‌లో వివిధ శాఖల తరలింపు ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుందని, త్వరితగతిన వివిధ శాఖలకు కార్యాలయాలు కేటాయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు.మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 20వ తేదీన సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన నూతన కలెక్టరేట్ కార్యాలయం నేటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమన్నారు. కలెక్టరేట్ లో పై అంతస్తులలో ఇంకా నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించి వారం రోజులు దాటిన నేటికీ వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాల కేటాయింపులు పూర్తిస్థాయిలో జరపకపోవడం మూలంగా వివిధ అవసరాల నిమిత్తం జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన



కలెక్టరేట్‌లో మంచినీటి సౌకర్యం, వాహనాల పార్కింగ్‌కు నీడ కల్పించాలని డిమాండ్ చేశారు.వివిధ అవసరాల నిమిత్తం వచ్చిన ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలన్నారు.కలెక్టరేట్ బయట ప్రజలు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు.పై అంతస్తులలోకి వికలాంగులు, వృద్ధులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం లిఫ్టులు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ జాయింట్ కలెక్టర్ల, సమావేశ మందిరాలు మాత్రమే పూర్తిస్థాయిలో అయ్యాయని మిగతా శాఖలకు సంబంధించిన కార్యాలయాలలో ఫర్నిచర్, కుర్చీలు, టేబుల్స్ నేటికీ అందుబాటులో ఉంచలేదన్నారు.కలెక్టర్ వెంటనే అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి వెంటనే ఆయా శాఖల కార్యాలయాలను తరలించి ఫైల్స్ అన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ భవనం సూర్యాపేట పట్టణానికి చాలా దూరం ఉండడం మూలంగా వివిధ అవసరాల నిమిత్తం కలెక్టరేట్‌కు వస్తున్న ప్రజలు రాకపోకలకు అత్యధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

మహిళలలో అవగాహన కోసం మణిబాబు కార్టూన్ పోస్టర్లు

- జిల్లా సంక్షేమ అధికారి జ్యోతిపద్మ

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ యువతులకు మహిళలకు సైతం మహిళా చైతన్యం ,ఆర్థిక స్వాలంబన ప్రాధాన్యం లాంటి సంక్లిష్ట విషయాలను సైతం సరళం చేసి అవగాహన కలిగేలా కార్టూనిస్ట్ మణి బాబు పోస్టర్లుగా అందించడం అభినందనీయమని జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ అన్నారు. ఆడ శిశువుల భ్రూణ హత్యల నివారణ, బాల్య వివాహాల నిషేధం, మహిళల ఆర్థిక స్వావలంబన, రుతుక్రమ పరిశుభ్రత నిర్వాహణ తదితర అంశాలపై ప్రముఖ కార్టూనిస్ట్ పల్లె మణి బాబు రూపొందించిన ఐదు కార్టూన్ పోస్టర్లను మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ పోస్టర్లను జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో వేల సంఖ్యలో ముద్రించి జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలలో మహిళలకు అవగాహన కల్పించేలా తమ శాఖ ద్వారా కార్యాచరణ చేయనున్నామని తెలిపారు. కార్టూనిస్ట్ పల్లె మణిబాబు మాట్లాడుతూ వేయి మాటల్లో చెప్పే భావాన్ని ఒక చిత్రంతో అత్యంత ప్రభావంతంగా చెప్పే అవకాశం ఉంటుందన్నారు . వివిధ ప్రభుత్వ శాఖలు ముందుకు వస్తే ఆయా శాఖల కార్యక్రమాల్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి తన వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.మహిళాభివృద్ధి సాధికారిక అంశాలపై తనకు కార్టూన్ రూపొందించే అవకాశం కల్పించిన జిల్లా సంక్షేమాధికారి జ్యోతి పద్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రూప, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎం. చైతన్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, రేవతి, తేజస్విని,క్రాంతి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





డీసీఎంఎస్ చైర్మెన్‌పై కేసులు ఎత్తివేయాలని నిరసన

నవతెలంగాణ-తిరుమలగిరి

డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘం,బీసీ సంఘం,ఆధ్వర్యంలో తిరుమలగిరి చౌరస్తా లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్, హనుమంతు యాదవ్, కిరణ్ యాదవ్ మాట్లాడుతూ బహుజన బిడ్డగా బీసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నాడనే, ఉద్దేశ్యంతో అగ్రవర్ణాలకు చెందిన మంత్రి జగదీశ్‌రెడ్డి వట్టెపై అక్రమ కేసులు పెట్టి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.రాష్ట్రం లో బహుజనులు అణచివేతకు గురవుతున్నారని తెలిపారు.నిరసన తెలిపిన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాంప్రభు, మల్లయ్య, మహేష్, ఉప్పలయ్య శ్యామ్, శ్రీశైలం, విష్ణు, లింగయ్య, కొమురమ్మ, పద్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ద్యాన్‌చంద్ క్రీడాస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

- క్రీడాహబ్‌గా సూర్యాపేట
- వచ్చే ఏడాది నుండి సూర్యాపేటలో స్పోర్ట్స్‌స్కూల్ ప్రారంభం
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత క్రీడా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ద్యాన్‌చంద్‌కే దక్కిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ క్రీడా, దినోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ధ్యాన్‌చంద్ క్రీడాస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం అన్నారు.మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడాలో అతిముఖ్యుడన్నారు.ఆయన జన్మదినోత్సవం సందర్భంగా ఈ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. క్రీడలంటే కేవలం ఆటలేకాదు, జీవితానికి అను సంధానమైన గెలుపు, ఓటమి, ధైర్యసాహసాలకు ప్రతీకలని పేర్కొన్నారు.దీని ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు.సమాజంలో జరుగుతున్న అనేక అనర్థాలకు కారణం సెల్‌ఫోన్లు, వ్యాయామం లేకపోవడమేనని తెలిపారు.రాబోయే రోజుల్లో క్రీడా హబ్‌గా సూర్యాపేట జిల్లా ను నిలిపెందుకు యువత కృషి చేయాలని కోరారు.వచ్చే



ఏడాది నుండే సూర్యాపేటలో స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు.యువతీ యువకులతో చలో మైదాన్ యువ ప్రతిజ్ఞ పేరుతో రోజుకు 30క్రీడలలో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన సూర్యాపేట జిల్లాకు చెందిన క్రీడాకారులు రవీందర్‌రెడ్డి, మల్లికాంభ, వెంకట్‌రెడ్డి, మహమ్మద్, కోటేశ్వరరావు, వంశీ, కల్యాణ్, వీరన్న, సమత, ,విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ట్రోపీలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, క్రీడాదికారి వెంకట్‌రెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా పట్టణంలో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-సూర్యాపేట

నిధుల లభ్యతను బట్టి అవసరం గల ప్రాంతాలను గుర్తించి దశల వారీగా పట్టణంలో అభివృద్ధి పనులు చేపడుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు.మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.30.00 కోట్లు, సీఎం మంజూరు చేసిన రూ 50.00 కోట్ల నిధులతో పట్టణంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. నిధులు మంజూరు చేసిన సియం కేసీఆర్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఎజెండా లో గల11 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.అనంతరం వార్డు కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి ,ఇ.ఇ.జి.కె.డి ప్రసాద్,వైస్ చైర్మన్ పుట్టా కిషోర్,కౌన్సిలర్లు ,కో -అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-మునగాల

నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని సీపీఐ(ఎం) నాయకులు నందిగామ సైదులు డిమాండ్ చేశారు.మంగళవారం కొక్కిరేణి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశం రావులపెంట వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిఎద్దడి కారణంగా సాగర్ ఎడమ కాలువ పరధిలో సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయని చెప్పారు. ఈ సమావేశం లో పార్టీ మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, .ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, రైతుసంఘం కార్యదర్శి రావులపెంట వెంకన్న, వ్యవసాయకార్మిక సంఘం మండల ఉ పాధ్యక్షులు ములకలపల్లి సైదులు, రావులపెంట శ్రీను, ముంత సాయి, భిక్షం పాల్గొన్నారు.



కేసీఆర్ మోసపూరిత విధానాలను ఎండగడతాం

నవతెలంగాణ-మద్దిరాల

కేసీఆర్ మోసపూరిత విధానాలను ఎండగడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశ వాద బీఆర్ఎస్‌ను ఓడిస్తామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టుల మద్దతు గెలిచిన బీఆర్ ఎస్ పార్టీ నాయకులు భవిష్యత్‌లో వామపక్షాలతో కలిసి పని చేస్తామని చెప్పి మిత్రద్రోహం చేసి బీజేపీతో స్నేహస్తం చాటిందన్నారు.బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పని చేస్తుందన్నారు.సెప్టెంబర్ ఒకటి నుండి 10 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. 10 నుండి 17 వరకు మండలవ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించి అమరవీరుల స్మారకస్థూపాలకు నివాళ్లుర్పిస్తామన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్,మండల కమిటీ సభ్యులు చిదిరాల నారాయణ, అల్లి మల్లయ్య ,గుడికందోజు బ్రహ్మాచారి, ఉబ్బని వీరయ్య, పోలోజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ యస్. వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉద్యోగ సంఘాలు చెప్తున్నాయని వాటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో డీఎస్సీ నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం 5,089 పోస్టులకు డీఎస్సీ వేస్తామని ప్రకటించడం సరికాదన్నారు.పదోన్నతుల ద్వారా ఖాళీ అయ్యే పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారానే భర్తీ చేయాలన్నారు.అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడలన్నారు.వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో నిరుద్యోగులతో కలిసి డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు జై నరసింహ రావు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, గడ్డం వినోద్, తదిరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకల్పనపై చర్యలు

- ఎపిక్ కార్డుల జారీలో సత్వరచర్యలు చేపట్టండి
- జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సందర్భంగా చేపట్టే వివిధ అంశాలపై నియోజక వర్గాల పరిధిలో పనిచేయుచున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్లు సి.హెచ్ ప్రియాంక, ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి ఆర్డీఓలు, నియోజకవర్గాల తహసీల్దార్లతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ తదుపరి పెరిగిన నూతన పోలింగ్ కేంద్రాలకు సంబంధించి క్రిటికల్,వల్నేరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపుపై సమీక్షించారు. ఈ నెల 26,27వ తేదీలలో జరిగిన నిర్వహించిన స్పెషల్ కాంపెయిన్ పై అందిన ఓటర్ దరఖాస్తుల స్వీకరణ, అభ్యంతరాల పై విచారణ జరిపి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే విఐ పి ల నమోదు వివరాలపై చర్చించారు. నాలుగు నియోజక వర్గాలలో 18 సంవత్సరాలు నిండిన యువత యొక్క ఓటర్ నమోదు ను పరిశీలించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు తరుచుగా నిర్వహించాలని సూచించారు. ఎన్ ఆర్ జీ ఎస్ ఈ ఫోల్డర్లలో వచ్చే ఫిర్యాదులపై



విచారణ చేపట్టాలని అలాగే నూతన బూత్ లెవల్ అధికారుల నియామకం పై చర్చించారు . ఎపిక్ కార్డుల ప్రింటింగ్ సత్వరమే పూర్తి అయ్యేలా చూడాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు కోదాడ సీహెచ్.సూర్యనారాయణ, హుజూర్ నగర్ ఎన్.జగదీశ్వర్ రెడ్డి, సూర్యాపేట వీరబ్రహ్మాచారి, తహశీల్దార్లు మహేందర్‌రెడ్డి, సాయిగౌడ్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీలు నాగభూషణం, రవికుమార్, పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ కార్యనిర్వాహక , న్యాయవ్యవస్థల, శాసన సభ్యుల విధుల తీరును తెలుసుకోవడానికి వచ్చిన సందర్భంగా విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, రాజకీయనాయకులుగా దేశం గర్వించే స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేను ప్రభుత్వ నిధులు,వాటి ఖర్చు తీరును నియోజకవర్గంలో , అభివృద్ధి పనులకు ఖర్చు చేశారో పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థులను పంపించిన ఎస్ఆర్ఎం పాఠశాల మేనేజ్‌మెంట్‌ను, తల్లిదండ్రులను, విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రాఖీ పండుగ సందర్భంగా ముందస్తుగా ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



మహిళా కార్మికులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మార్కెట్‌తో పాటు మున్సిపల్‌లో పనిచేస్తున్న 150 మహిళా కార్మికులకు సుమారు రూ. 50 వేల విలువైన చీరలను మార్కెట్‌చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ తన స్వంత ఖర్చులతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె వ మహిళా కార్మికులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, కుదురుపాక శ్రీలత, ఫతేపురం సరిత,గిలకత్తుల ప్రియలత, నాయకులు సురేష్, ఎనగందుల మల్లేష్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగం, అధిక ధరలకు వ్యతిరేకంగా పోరాటాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగం, అధిక ధరలకు వ్యతిరేకంగా దశల వారిగా పోరాడుదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే సవంత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనం బయటికి తీసి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తానని, ధరలు అదుపు చేస్తానని చెప్పి దేశాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టారని వాపోయారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, వీర బోయిన రవి, మండల కార్యదర్శి రణపంగి కృష్ణ, సీఐటీయూ జిల్లాఅధ్యక్షుడు రాంబాబు, మడ్డి అంజిబాబు, చంద్రయ్య, గోపాలరెడ్డి, బొమ్మిరెడ్డి గోపి రెడ్డి, కొండమీద రాములు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.





సాముల రామిరెడ్డి దంపతులకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా నియామకమైన హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి దంపతులను సోమవారం రాత్రి కోదాడ మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్‌పద్మావతిరెడ్డిని సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రాంతవాసులకు చిరకాల పరిచితుడైన సాములరామిరెడ్డి ఈ ప్రాంతం నుండి టీటీడీ బోర్డు మెంబర్‌గా నియామకం కావడం హర్షనీయమన్నారు.30 ఏండ్లకు పైగా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉంటూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన యువతకు ఆదర్శమన్నారు టీడీడీ బోర్డు సభ్యుడుగా ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే 11వ వార్డు హరిజనవాడకు చెందిన మేళ్లచెరువు భాస్కర్ వయసు 20కిడ్నీలు రెండు చెడిపోయి హైదరాబాదులోని నీమ్స్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న ఈయనకు మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు మంగళవారం రూ.5వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఆకుల రాము చింతిరియాల నాగయ్య మీసాల శరత్ మేరీగా గురువయ్య రామన్న తదితరులు పాల్గొన్నారు.

కాపుగల్లు ప్రాథమిక వైద్యశాలకు కరెంట్ కట్

- 18 నెలలు కరెంట్ బిల్లు బాకీ
- బడ్జెట్ లేకనే విద్యుత్ బిల్లు చెల్లించలేదు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామం లోని ప్రాథమిక వైద్యశాలకు గత 18 నెలలుగా కరెంటు బిల్లు బాకీ ఉండడంతో అధికారులు ఎవరు స్పందించకపోవడంతో విసుకు చెందిన విద్యుత్ అధికారులు మంగళవారం కరెంట్ కుట్ చేశారు. దీంతో వైద్య సిబ్బంది ఇన్వర్టర్ సహాయంతో వైద్యం చేశారు. 18 నెలలుగా సుమారు లక్షన్నర బాకీ ఉందని, ఎన్నిసార్లు విన్నవించుకున్న సంబంధిత అధికారులు ఎవరు స్పందించక పోవడంతో విద్యుత్ను నిలిపివేశామని విద్యుత్ ఏయి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వైద్యాధికారి నిరంజన్ మాట్లాడుతూ బడ్జెట్ లేకపోవడంతో విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోయామని అన్నారు. ఇదే విధంగా అనేక ప్రాథమిక వైద్యశాలలకు విద్యుత్ బిల్లులు చెల్లించ లేదని అన్నారు. ఒకవేళ విద్యుత్ అదేవిధంగా నిలిపివేస్తే వ్యాక్సిన్ లను తరలించుకొని పోతామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులపై ఒత్తిడి వలన కొన్ని రోజుల వరకు విద్యుత్ ఇచనా విద్యుత్ బిల్లు చెల్లించకపోతే మరల విద్యుత్ అధికారులు వైద్యశాలలకు ఎప్పుడో ఒకప్పుడు అయినా నిలిపివేస్తారు. కావున ప్రజలకు అత్యవసర వైద్యం అందడం కోసం ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విద్యుత్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించి వాటికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



తన ఇద్దరు బిడ్డలపై అక్రమకేసులు బనాయించడం సరికాదు

- డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్య అక్క మంగమ్మ

నవతెలంగాణ-సూర్యాపేట

తన తమ్మునితో నా ఇద్దరు కొడుకులు తిరుగుతున్నారని పోలీసులు వారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ అక్క మంగమ్మ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక గాంధీనగర్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు.తన కుమారులను పోలీసులు నిర్బంధించి ఎక్కడ పెట్టారో కూడా చెప్పకుండా బయ బ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు.3 రోజుల నుండి తమ కుటుంబాన్ని మంత్రి అనుచరులు, పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఓటమికి పని చేసిన బుచ్చిరాములు లాంటి ద్రోహులను వెంట పెట్టుకొని మంత్రి కోసం కష్టపడ్డ తన ఇద్దరు బిడ్డలపై అక్రమకేసులు పెట్టించడం సరికాదన్నారు.వారిని వెంటనే వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు.తన భర్త కూడా 2001 నుండి పార్టీలో ఉండి కుడకుడలో ముఖ్య కార్యకర్తగా మంత్రి గెలుపు కోసం పని చేశాడని తెలిపారు. కాగా తన భర్త ఆరోగ్యం బాగోలేక చనిపోయిన సమయంలో కనీసం పలకరించేందుకు కూడా మంత్రిరాలేదని గుర్తు చేశారు.మంత్రికి ఇక రాజకీయ జీవితం ఉండదని విమర్శించారు.'కార్యకర్తల ఏడుపు మంచిది కాదని.. ఎవరు మంత్రికి ఓటు వేయొద్దంటూ' బోరున విలపించారు.



నందమూరి హరికృష్ణ వర్ధంతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

నందమూరి హరికృష్ణ వర్ధంతిని సోమవారం పట్టణ కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రెసిడెంట్ గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల నాయకులు మచ్చ నరసింహ గౌడ్, యాదగిరిగుట్ట టౌన్ ప్రెసిడెంట్ చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ఎర్ర కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు సీసా రాజు, రయాదగిరిగుట్ట పట్టణ నాయకులు మల్లేష, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు

నవతెలంగాణ -వలిగొండరూరల్

హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంతుర్కపల్లి గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి మూడవసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించినందున మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎంపిటిసి తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎర్ర నిరంజన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నరసింహ, మాజీ సర్పంచ్ గుండు శేఖర్ రెడ్డి, ఉప్పుల స్వామి, వెల్మ కన్న వెంకటేష్, బట్టు సాయి, బట్టు నరేష్, మునగాల నవీన్, బట్టు లచ్చయ్య, బట్టు మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు అంటేనే బీఆర్ఎస్‌కు కంచుకోట

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

ఆలేరు అంటేనే బీఆర్ఎస్ కు కంచుకోట అని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నివాసంలో ఆలేరు మండలం గొలనుకొండ గ్రామం నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మాటూరి మణికంఠ ఆధ్వర్యంలో 40 యువకులు సైతం చేరారు. వారిని మహేందర్ రెడ్డి కండువకప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ మొత్తం గులాబీమంగా మారుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. చేరిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ జిల్లాపల్లి స్వామి, కాంగ్రెస్ యూత్ నాయకులు మాటూరి మణికంఠ, వడ్డేపల్లి రాజు, బాకీ వేణు, గంధమల నితిన్, వంగాల భరత్, క్రాంతి బాల్య రమేష్, బాల్య వెంకటేష్, మాటూరు ప్రశాంత్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరపాక లక్ష్మీ రామ్ చందర్, ఎక్స్ ఎంపిటిసి బి ఆనంద్, గ్రామ శాఖ అధ్యక్షులు భాకి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాటూరు రవి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బిక్షపతి, యూత్ అధ్యక్షులు సుప్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డులోని సుందరయ్య కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆ కాలనీ ప్రజలు మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కాలనీలో అభివృద్ధి పనులు జరగలేదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్లు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, జంగారెడ్డి, టి.శ్రీను, బాల్‌రెడ్డి, వెంకటేశం, రామారావు, మల్లేశ్, శ్రీనివాస్‌రావు, శివారెడ్డి పాల్గొన్నారు.

విధులకు రాకున్నా పెన్సిల్‌తో హాజరు వేసుకుంటున్నారు..

- రుణమాఫీ పై స్పష్టత ఇవ్వాలి...
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో వైద్యశాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్



నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లాలో వైద్యుల,వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని బుధవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆలేరు జడ్పిటిసి సభ్యుడు డాక్టర్ కుడుదుల నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని సిహెచ్సి,పిహెచ్సి లలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని,విధులకు హాజరు కాకపోయినా పెన్సిల్ తో హాజరు వేసుకుంటూ మరుసటి రోజు సరి చేసుకుంటున్నారని ఇటీవల ఓ దిన పత్రికలో వచ్చిన కథనం పై భువనగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వాడివేడి చర్చ జరిగింది.జిల్లా కేంద్ర ఆసుపత్రి లో మార్చురిలో మృతదేహం ముఖంపై ఎలుకలు కాట్ల ఉండడం వార్తలలో చూశామని గుర్తు చేశారు.ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు గైర్హాజరు అయినా పెన్సిల్ తో హాజరు వేసుకోవడం పై ఇటీవల పత్రికలో ప్రచురితమైన అంశాన్ని సభ దృష్టి కి తీసుకెళ్లారు.ఈ విషయం పై సభాధ్యక్షులు జడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సంబంధిత ఆసుపత్రుల సమన్వయ కర్తను వివరణ అడగడంతో ఆలేరు ఆసుపత్రి లో కొన్ని లోపాలను గుర్తించామని త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని,వివాదాలు రాకుండా ఆసుపత్రులలో తప్పకుండా బయోమెట్రిక్ పరికరాలను పనిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆలేరు ఆసుపత్రి లో వైద్యసిబ్బంది పట్ల డిసిహెచ్ఎస్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టి కి వచ్చిందని అది మార్చుకోవాలని డాక్టర్ నగేష్ సూచించారు.ప్రజారోగ్యమే పరమావధిగా పని చేయడమే కర్తవ్యం భావించాలని ఆయన కోరారు. రైతుబంధు పై స్పష్టత ఇవ్వాలని, అసలు ఇస్తామని, వడ్డీ మాఫీ చేయలేదని, బ్యాంకులు రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీలో ఎన్ని రూపాయల వరకు రుణమాఫీ జరిగిందని అసలు వడ్డీ ఎంతైనా అంశంపై ఇంతవరకు స్పష్టత లేదని ఆరోపించారు. ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాలలో రైతులను నమ్మించి తాలు పేరుతో కోతలు పెడుతున్నారని అధికారులను నిలదీశారు. రైస్ మిల్లర్స్ దగ్గర దాన్య నిలువ చేసేందుకు అవసరమైన సదుపాయాలు ఏమనుకున్నాయో ఇంతవరకు క్లారిటీ లేదని ఆలోచించగా, కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ గతంలో రైతులకు ధాన్యం కొనుగోలు జరిగిన ఇబ్బందులను తన దృష్టిలో ఉన్నాయని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సీనియర్ అధికారులు ఏర్పాటు చేశాపు కదా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెండో విడత గొర్రెల పంపిణీ పంపిణీ జాబితాలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని సభా దృష్టికి తీసుకురాగా, తప్పకుండా ప్రజాప్రతిని భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో పశువుల అధికంగా ఉన్న ప్రాంతాలలో అందుకు తగ్గ పశువైద్య సిబ్బంది లేరని సిబ్బంది ఉన్న ప్రాంతాల నుంచి సర్దుబాటు చేయాలని రైతులకు అసౌకర్యం లేకుండా చూడాలని జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి అధికారులకు సూచించారు. జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్ మాట్లాడుతూ క్రషర్లతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఇండ్లు గోడలు పగులుతున్నాయని పరిసర ప్రాంతా ప్రజలు ఇబ్బందులకు గురవుతాను ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన క్రషర్లపై చర్యలు తీసుకోవడం లేదని, తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామ రెవెన్యూ తండాలో సర్వేనెంబర్ 45 లో 29 మంది రైతులకు ఓటుభూమి పట్టాలు పంపిణీ చేశారని, మిగతా ఏడు మంది రైతులకు ఎంతవరకు ఏ కారణాలు లేకుండా పోడు భూమి పట్టా పంపిణీ చేయలేదన్నారు. డి ఎఫ్ ఓ పద్మజారాణి అసైన్మెంట్ కమిటీలో నన్ను సభ్యుడిగా ప్రకటన చేసేటువంటి సమాచారం ఇవ్వకుండా పోడ్ భూమి పట్టాలు పంపిణీ చేశారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దరవత్ బిక్కు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సిహెచ్ కృష్ణ రెడ్డి, డిప్యూటీ జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, జడ్పిటిసిలు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, నరేందర్ గుప్తా, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జిల్లా అధికారులు, జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం లోని పెద్ద కందుకూరు గ్రామం, గ్రామపంచాయతీ కార్యాల యంలో మంగళవారం గ్రామ సర్పంచ్ భీమగాని రాములు కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కల్యాణ లక్ష్మిచెక్కులను అందుకున్న వారిలో అరిగే సంతోష ,సిద్ధులు, సీస గీత ,స్వామి, జోగు విమల,సిద్దప్పలు ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

విద్యాశాఖలో గత 20 ఏండ్లుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆదివారం మంగళ వారం కలెక్టర్ వినయ్‌భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ పాండరి దొమ్మాట భాస్కర్ ,జేఏసీ కోశాధికారి శ్రవణ్, రవిప్రసాద్, విజయ్ కుమార్, స్వామి, యాకయ్య, లింగస్వామి, తిరుపతి, కృష్ణ, బాలయ్య, నందకిషోర్, పరుశరాములు, స్వామి పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు అందజేత

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో చేగూరి మల్లేశం రూ.25వేలతో నందనం గ్రామ యువతకు క్రికెట్ కిట్ అందజేశారు. అనంతరం మల్లేశంని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం బాలరాజు ,కాంచనపల్లి వేమలేష్ ,కంచనపల్లి శివ , కొల్లూరి శ్రీకాంత్, కొండాపురం దుర్గాప్రసాద్, బొల్లెపల్లి సందీప్ మల్లేషన్న యువసేన సభ్యులు చేగూరి అజయ్, మోహన్, గణేష్ రెడ్డి , నరగొని రాజు, నవీన్ రెడ్డి , బాలకృష్ణ , సురేష్ , వినయ్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

నవతెలంగాణ- రాజాపేట

తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని మదర్ డెయిరీ డైరెక్టర్ అర్కాల గాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్ అన్నారు. మంగళవారం బీసీ బంధు కింద మంజూరైన 21 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మంజూరైన చెక్కులను చల్లూరుకు చెందిన బొంత సుధాకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, రమేష్, జానకి రాములు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీసీ బంధుచెక్కులు అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని తూర్పు గూడెం ,సారాజిపేట, కొల్లూరు, కొలనుపాక గ్రామాలకు బీసీ బంధు చెక్కులను గ్రామ సర్పంచులు వంగాల శ్రీశైలం బండ పద్మ పర్వతాలు కోటగిరి జయమ్మ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం లబ్దిదారులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య ,మదర్ డైరీ డైరెక్టర్ దుంతిరి సోమిరెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి, జంగస్వామి, బండ మహేందర్ పార్టీ నాయకులు బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ ఫలాలు

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేద ప్రజలకు సంక్షేమ ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. యదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామం నుండి శ్రీ సాయి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సుమారు 50మంది బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. మాసాయిపేట గ్రామంలోని శ్రీ సాయి ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు తాడురి నర్సింహులు, ఉపాధ్యక్షులు గజం మహేందర్, 50 మంది ట్రాక్టర్ ఓనర్ లు, డ్రైవర్ లు పార్టీలో చేరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలెందర్ రెడ్డి, కో ఆప్షన్ ఎం.డి యాకూబ్, పి.ఎ.సి.యస్ డైరెక్టర్ కొల లింగం, వార్డు సభ్యులు కళ్లెం జహంగీర్, సుంచు వినోద్, ఎమ్.డి ఉస్మాన్ పాల్గొన్నారు.

కుర్షిద్ పాషా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ఆలేరుటౌన్

జర్నలిస్టు మహమ్మద్ ఖుర్షీద్ పాషా జన్మదిన వేడుకలను మంగళవారం ఆలేరు పట్టణంలోని గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఆయన్ను పూలమాలవేసి,సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు, యేలుగల కుమారస్వామి, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్ బాబా, ఉపాధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, శనిగరం శ్రీనివాస్,గుండు మధు, ఆలేరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం,కమిటీ సభ్యులు, సందేనా.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీలో జాతీయ క్రీడా, మాతృభాష దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా, మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు మాతృభాష తెలుగు గురించి విద్యార్థులకు వివరించారు. అదే విధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. క్రీడా, వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యానాల ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు ధ్యాన్‌చంద్‌సింగ్ హాకీ క్రీడా విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రోవ్‌లో క్రీడా, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రీడా ఉపాధ్యాయుడు అనిల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమీషన్లు అడిగితే ఖబర్దార్

- చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఘాటు వ్యాఖ్యలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు, లబ్ధిదారుల నుండి , ఎవరైనా కమిషన్లు అడిగినట్లయితే ఖబర్దార్ అని, కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు ,గొంగిడి సునీత, టెస్కాబ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి హెచ్చరించారు. ఆలేరు పట్టణంలో మంగళవారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విలేకరులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా లబ్ధిదారులకు అందాలని తెలియజేశారు. బీసీ బంధు చెక్కుల అందుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మెన్ ఎలిమినేట్ సందీప్ రెడ్డి, కలెక్టర్ వినయ.కృష్ణారెడ్డి,మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మురళిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత

ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి , డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మంగళవారం ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి, రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకున్న సందర్భంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,కౌన్సిలర్ బేతి రాములు, జూకంటి శ్రీకాంతు,జిల్లా గ్రంధాలయప్ప డైరెక్టర్ ఆడేపు బాలస్వామి,ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లుపత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, ముదిగొండ శ్రీకాంత్, కూతాటి అంజన్, వార్డు అధ్యక్షులు సీసా సత్తయ్య గౌడ్, కర్రె అశోక్, బీజని మధు కుమార్, ఎండి ఫయాజ్,జమాల్,బన్నీ కటకం బాలరాజు, బాసాని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లోనూ నియోజకవర్గం అభివృద్ధి ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

అన్ని రంగాల్లోనూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని మరింత అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని పేదలకు, బీసీ బంధు 300 చెక్కులను పంపిణీ చేయడం హర్షణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార సంఘాల బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేట్ సందీప్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య,ఆలేరు వ్యవసాయమార్కెట్ చైర్మెన్, మోత్కుపల్లి. జ్యోతి ప్రవీణ్, జెడ్పీటీసీ, వస్పరి శంకరయ్య, మోట కొండూరు జెడ్పిటిసి పల వెంకటరెడ్డి, పైలా. ఇంద్ర సత్యనారాయణ రెడ్డి,వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, పిఎసిఎస్‌చైర్మెన్ మొదలగుండ్ల మల్లేశం వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి,ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు, కౌన్సిలర్లు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-గుండాల

ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన గుండాల గ్రామ సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్యలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం వాసవి గార్డెన్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుకి ఆత్మీయ సన్మాన సభలో ఆయనతో పాటు మండలంలోని గుండాల,నూనెగూడెం,పెద్దపడిశాల గ్రామాలకు చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని,బీర్ల అయిలయ్య చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సైనికుడిలా పనిచేస్తానన్నారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ బుషిగంపల పరుశురాములు,బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మలిపెద్ది లక్ష్మారెడ్డి వార్డ్ మెంబర్లు బండి ఎల్లయ్య,గన్న లక్ష్మారెడ్డి,గడ్డం అయిలయ్య నాయకులు కప్పరి నాగిరెడ్డి,సీత ఎల్లయ్య,బండి రాములు,రాజయ్య,దేవనబోయిన చంద్రయ్య,కొడవర్తి మల్లయ్య,పార్వతమ్మ,ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ జనాభా తక్కువ నమోదుతో పథకాలు నష్టపోతున్నామని ధర్నా



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఎస్సీ మాదిగల జనాభా తక్కువగా నమోదు చేయడంతో దళితబంధుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా తీవ్రంగా నష్టపోతున్నామని ఆ గ్రామ ఎస్సీలు మంగళవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 98 ఎస్సీ మాదిగ కుటుంబాలు, 352 మంది జనాభా, 168 మంది ఓటర్లు ఉన్నారని, 2015లో సమగ్ర కుటుంబ సర్వే తర్వాత గ్రామంలో 38 మంది మాత్రమే మాదిగల జనాభా ఉన్నట్టు నమోదు చేశారని తెలిపారు. దీంతో నాటి నుంచి నేటి వరకు పలు రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు నష్టపోతున్నామన్నారు. దళితబంధు లాంటి పథకంలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామ వాస్తవ ఎస్సీ జనాభా నమోదు చేయాలని, దళితబంధుతో పాటు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనికోరారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీలు చేస్తున్న ధర్నాకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుల సు రేష్ తదితరులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళితులు కురుమేటి యాదమ్మ, తాళ్లపల్లి రామక్క, రాంపాక రాజమ్మ,అన్నెపర్తి పుష్పమ్మ, భూలక్ష్మీ, పూలమ్మ, ఎల్లమ్మ, యాదమ్మ, సైదులు, పాండమ్మ, సుగుణ, జ్యోతి, అరుణ, వరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మోత్కూరు

నల్లగొండ బొట్టుగూడలో సెప్టెంబర్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర ద్వితీయ మహాసభల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు కోరారు. మున్సిపల్ కేంద్రంలో మంగళవారం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మహాసభల కరపత్రాలు విడుదల చేశ్వారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతపై జీఎస్టీ తొలగించాలని, నూలు, రంగులు, రసాయనాల ధరలు తగ్గించాలని, నూలుపై 40శాతం సబ్సిడీ కార్మికుల ఖాతాల్లోనే జమ చేయాలని, కార్మికుల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి చైర్మన్ మంచె గోవర్ధన్, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగరి రాములు, ఉపాధ్యక్షుడు పసునూరి యాదయ్య, నాయకులు పసునూరి రమేష్, రచ్చ శ్రీను,బిరుదు శ్రీను, పసునూరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలివ్వాలని వినతి

నవతెలంగాణ - భువనగిరి

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కి క్యాంప్ ఆఫీస్‌లో వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగునంగా వేతనాలు రూ. 18వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లలిత సంతోష్ ని తదిత కార్మికులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు పిఆర్‌సీని పెంచినందుకు మంగళవారం ఆలేరు పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ,ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటాలకు కళాకారులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, డైరెక్టర్ కుండే సంపత్, పి.వెంకటేష్, కళాకారులు మందుల విజయ, కృష్ణ, గొల్ల పెల్లి కృష్ణ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

నాగయ్యకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

భువనగిరి కళాశాల క్రీడా మైదానంలో జరిగిన హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా పట్టణానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు పూల నాగయ్యను ,మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో సబ్ కలెక్టర్ వీరారెడ్డి చేతుల మీదుగా శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మేమేంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డి వై ఎస్ ఓ ధనుంజయ , మున్సిపల్ చైర్మెన్ అంజయ్య , కిష్టయ్య , స్టాలిన్ బాబు, ఇతర క్రీడా సంఘాల నాయకులు ,క్రీడాకారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నీటి గుంతలో వరినాట్లు వేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్లే దారిలో ఏర్పడిన పెద్ద నీటి గుంతలో మంగళవారం మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు రాంబాబు ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు వరినాట్లు వేసి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం రాంబాబు



మాట్లాడుతూ వర్షపు నీటితో నీటి గుంత ఒక కుంటలా దర్శనమిస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నీటి గుంతలో నుండి ద్విచక్ర వాహనదారులు ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు నీటి గుంతలో నీరు బయటకు వచ్చి ప్రయాణికులపై పడి దుస్తులు పూర్తిగా తడిసిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నీటి గుంత సమస్య పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పస్తం మల్లేశ్, మామిండ్ల ఉపేందర్, దేప అభి, రుద్ర శ్రావణ్, జెల్ల సాయి పాల్గొన్నారు.

గుంతలను పూడ్చిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట నుండి సైదాపురం, మాసాయిపేట, గౌరాయపల్లి మీదుగా పొట్టిమరీ వరకు గుంతల మయంగా మారిన రోడ్డును మంగళవారం, మాసాయిపేట శ్రీ సాయి ట్రాక్టర్ అసోసియేషన్ యూనియన్ సహకారంతో, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలేదర్ రెడ్డి ఆధ్వర్యంలో గుంతలు పూడిపించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మాజీ టౌన్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కో ఆప్షన్ యాకుబ్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రకాష్ గౌడ్, కళ్యంజహంగీర్ గౌడ్, శ్రీ సాయి ట్రాక్టర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు తాండూరి నరసింహ, వాకిటి కనకయ్య, గజం మధు, దొంతి నాగరాజు, ఎస్ కే యాకుబ్, ఇమామ్, తాండూరు శీను, తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కుల నార తీయడానికి మంత్రికి కత్తి దొరకడం లేదా?

నవతెలంగాణ-సూర్యాపేట

అక్రమార్కుల నార తీస్తానని ప్రగల్బాలు పలుకుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డికి కత్తి దొరకలేదా అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ ప్రశ్నించారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.దశాబ్ద కాలం నుండి ఆ బడి నుండి వచ్చిన అక్రమార్కులను చుట్టూ రక్షణ వలయంగా పెట్టుకొని వాళ్ళని మూల స్తంభాలుగా చేసుకొని సూర్యాపేటలో అవినీతి పాలన కొనసాగిస్తున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమకారులు గెలిపిస్తే చీమల పుట్టలో పాములు జొరబడ్డట్టు ఇక్కడ ఉద్యమం నిర్మించిన వారందర్నీ పక్కకు నెట్టి నువ్వు ఆ అక్రమార్కులను నీ అక్కున చేర్చుకున్నది వాస్తవం కాదా అని నిలదీశారు. సూర్యాపేటకు ఒక శాస్త్రీయమైన అభివృద్ధి ప్రజాస్వామిక వాతావరణాన్ని కల్పిద్దామని ప్రయత్నం చేసిన వారందరినీ దూరం నెట్టి, కాకి దయాకర్, చివ్వెంల దేవిడ్,కట్కూరి గన్నారెడ్డి లాంటి వారందర్నీ క్షోభకు గురి చేసింది నిజం కాదా అని ఆరోపించారు.మంత్రికి చిత్తశుద్ధి ఉంటే కుడకుడ గుట్టల చుట్టూ తరిగిపోయిన భూమిని,అన్యాక్రాంతానికి గురైన సర్కారు భూమిని స్వాధీనం చేసుకుని ప్రజలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.కుడ కుడ గుట్టల చుట్టూ శ్మశానవాటికను సైతం రియల్ ఎస్టేట్ వెంచర్ చేసి అమ్ముకోవడమే కాకుండా ఎస్వీ కాలేజీ పక్కన ఉన్న సూర్యాపేట వైశ్యుల భూమిని ఖబ్జా చేయడానికి ప్రయత్నించి నీ శిబిరంలో చేరిన ఆ నాయకుని ఆగడాలపై విచారణ చేయిస్తారా అని ప్రశ్నించారు. చివ్వెంల మండలంలో సూర్యాపేట మండలంలో జరుగుతున్న భూ దందాలకు మంత్రి అనుచరులే ప్రధానకారణం అన్నారు. దందాల అధికార పోటీలో తనకు ఎదురొచ్చిన వారిని తప్పించే ప్రయత్నంలో తనకు తానే సత్యహరిచంద్రుడులుగా కితాబులిచ్చుకుంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.తనను విభేదిస్తే పోలీస్ కేసులు పెట్టడం సరి కాదన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్యయాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్‌ముదిరాజ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్నాయక్,విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, చివ్వెంల మండల అధ్యక్షుడు సుమన్‌నాయక్, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ వల్కిరాజు, ఆత్మకూరు మండల కోఆర్డినేటర్ జాటోతు శ్రీను, పెన్‌పహాడ్ మండల బాధ్యులు,పానుగోటి సూర్యనారాయణ, పట్టణ నాయకులు దేవత సతీశ్, రైతు సమితి జిల్లా కార్యదర్శి మల్సూర్, విద్యార్థి జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్‌సింగ్, మైనార్టీ సెల్ నాయకులు ఉమర్ పాల్గొన్నారు.



విద్యారంగా అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కనబడడం లేదా

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యారంగా అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కనబడడం లేదా అని కోదాడ బీఆర్ఎస్ విద్యార్థి, విభాగం యువజన విభాగం నాయకులు అన్నారు. పట్టణంలో సోమవారం గుడుగుంట్ల ఫంక్షన్‌హాల్‌లో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు చేసిన ఘాటు వ్యాఖ్యలకు స్పందిస్తూ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో టూరిస్ట్ రాజకీయ నాయకులకు నూకలు చెల్లాయని ఎద్దేవా చేశారు.మంత్రిగా ఉండి విద్యార్థి యువజనుల గురించి పట్టించుకోని వారు నేడు ర్యాలీలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే విద్యార్థి, నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగాయన్నారు.విద్యారంగ సమస్యలను అన్నిటిని కేసీఆర్ ప్రభుత్వం పరిష్కారం చేసిందన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బత్తుల ఉపేందర్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఇమ్రాన్‌ఖాన్, విద్యార్థి విభాగం అధ్యక్షులు నాగుల్‌పాషా, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు నాని, వంశీ, ఆసిఫ్, తరుణ్ పాల్గొన్నారు.

ఆశాలతో అదనపు పనులు చేయించొద్దు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆశావర్కర్లతో పారితోషికం లేని పనులు చేయించొద్దని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ డిమాండ్ చేశారు.నియోజకవర్గ పరిధిలోని ఆశాలు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జంగంపల్లి సాయికుమార్,వాణి, లింగమ్మ, కనకమ్మ, కళావతి ,అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సూర్యనారాయణ,డీఎస్పీ ప్రకాష్ అన్నారు. మంగళవారం ఓటరు అవగాహనా కార్యక్రమం సందర్భంగా పట్టణంలో సన ఇంజనీరింగ్ కళాశాల నుండి విష్ణు రామ థియేటర్ వరకు ఉద్యోగులు ద్విచక్ర వాహనర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పట్టణవాసులు పాల్గొన్నారు.

మాతృభాష తల్లితో సమానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మాతృభాష తల్లితో సమానమని, తల్లిని ఎంత గౌరవిస్తామో మాతృభాషను కూడా అంతే గౌరవించాలన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు కథల పోటీలు, ఉపన్యాస, స్మృతి ధారణ,భాష క్రీడలు, పద్యాల గేయాల పోటీలు నిర్వహించారు. వీటిలో గౌడిచర్ల ఆరాధ్య, రమణబోయిన ప్రావస్త, ప్రతిభగరపరిచి ప్రథమ స్థానంలో, గాజుల నందిత, నకుల్, అన్విత్ లు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో వీరికి ప్రశంసా పత్రాలతో పాటు పుస్తకాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో మల్లెపాక రవీందర్, భీవనపల్లి శ్రీనివాస్ ,పాలకుర్తి ఎల్లయ్య లక్ష్మీనారాయణ, గుండ్ల ఆంజనేయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలుచేయాలని ధర్నా

కోదాడరూరల్ :ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ఒరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనారిటీలకు, గిరిజనులకు, దళితులకు అనేక రకాల వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల సమయంలో ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నంబూరు సూర్యం, రైతుసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు హనుమంతరావు, చిలుకూరు మండల అధ్యక్షులు గురవయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, వేమూరు సురేష్, గద్దెమురళి, మైకు నాగులు, బేకుమట్ల దుర్గారావు, నాగరాజు, వేముల పుల్లారావు, లక్ష్మీనారాయణ,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నల్గొండకలెక్టరేట్ :గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మునీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి మాతృభాషలను అభిమానించవలసిన అవసరముందన్నారు.అనంతరం విద్యార్థులకు వక్తృత్వం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతుల్ని ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య ,తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ వి.వి. సుబ్బారావు, డాక్టర్ ఎన్.దీపిక,ఎన్. లవేందర్ రెడ్డి, డాక్టర్ వి. శ్రీధర్, జి. గోవర్ధనగిరి, డాక్టర్ టి. సైదులు, పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పీహెచ్‌సీలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కోరారు.మంగళవారం 14 వ రోజు కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎంలు గత 16 సంవత్సరాలు గా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని అన్నారు. వారు కరోన సమయంలో సుదీర్ఘమైన సేవలందించారని బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేస్తారని గత ఎన్నికల లో హామీ ఇచ్చి ఇప్పటి వరకు చేయలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి రాజారామ్,రెండవ ఏఎన్ఎం జిల్లా నాయకులు లక్ష్మీబాయి, స్వప్న , ఏఐటీయుసి నాయకులు నిమ్మల ప్రభాకర్, నాయకురాలు పార్వతి, శిరోమణి, గీత, భారతి, పర్వీన, స్వాతి, కమల, గోపమ్మ రూపా రాణి ,రజిని, కవిత, సుజాత, లక్ష్మమ్మ, నాగలక్ష్మి, ధనమ్మ సునీత, మాధవి ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలుగు బాషాదినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని జి ప ఉ పా, దిర్శించర్ల నందు విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషోద్యమ కర్త గిడుగురామ్మూర్తి,క్రీడాస్ఫూర్తి ప్రదాత ధ్యాన్ చంద్ చిత్రపటాలకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి శ్రీదేవి, ఎన్ విజయ్ కుమార్,ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం జనాలపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు ఆగస్టు 29,30 తారీకులలో నిర్వహిస్తూ ఎమ్ ఎస్ ఫౌండేషన్ సహకారంతో ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను ఎంపీపీ స్నేహలత చే ప్రారంభించారు. పాటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, మధ్యాహ్న భోజనం ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్,శ్రీ మల్లికార్జున దేవస్థానం చైర్మన్ ముత్తినేని సత్యం సహకారంతో అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అశోక్, గ్రామ సర్పంచ్ కొమ్ము వెంకన్న, ఎంపీటీసీ ధరావత్ రంగమ్మ, ఎంపీఓ మారయ్య, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, టీఎస్ ఎంఎస్ ప్రిన్సిపల్ వి.బాలరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, ఎస్‌జిఎఫ్ మండల కన్వీనర్ పి.పుల్లయ్య, పీఈటీలు రమేష్, అంబేద్కర్, రాజీవ్, వెంకన్న, వీరమల్లు,పాషా, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులవృత్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఎం కేసీఆర్ కులవృత్తులకు పెద్దపీట వేశారని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వెనుక రెండు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ధోబీ ఘాట్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు.అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన పథకాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆ సంఘంఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఆర్‌డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్,శ్రీకాంత్, బాలు, సలోమీ, ఉమా, కావ్య, అశ్విత, శ్రావణి, హాసిని, షాహిన, హర్షత్, సిద్ధు, విగ్నేష్, నవ్యహేమంత్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

●ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్

నవతెలంగాణ-కోదాడరూరల్

సెప్టెంబర్ 9న జరిగే జాతీయ మెగాలోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యన్ శ్యామ్‌సుందర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని కోర్టు హాల్లో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ బ్యాంక్ సంబంధిత కేసులు ఎక్కువగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులకు సత్వర న్యాయంతో పాటు సమయం డబ్బు ఆదా అవుతుందన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిభవ్య, సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ చిత్తలూరిసత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, తమ్మినేని హనుమంతరావు, పాషా, నాళం రాజన్న, సీతారామరాజు, సిఐలు రామకృష్ణారెడ్డి, అన్ని మండలాల ఎస్సైలు పాల్గొన్నారు.

పాడి రైతులు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పాడి రైతులు,పశు పెంపకందారులు పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణ,గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని ప్రాంతీయ పశువైద్యాధికారి డాక్టర్ భయగాని రవి ప్రసాద్‌గౌడ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని అన్నారం గ్రామంలో చేపట్టిన ఉచిత వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. గ్రామంలోని మొత్తం 68 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ,50 పశువులకు సూడి పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధి నివారణ కోసం టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, మండల పశు వైద్యాధికారి నరేష్ వెంపటి పశువైద్యాధికారిని డాక్టర్ మమత ,వెటర్నరీ అసిస్టెంట్ రవి, గోపాలమిత్ర సూపర్వైజర్ ఎల్ శ్రీనివాస్, గోపాలమిత్ర కుంచాల శ్రీనివాస్ రెడ్డి ,లింగయ్య, శ్రీను గ్రామంలోని పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలహామీలు అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణలో 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్నయాదవ్,మండల కార్యదర్శి పుప్పాల యాదయ్య, బీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పగడాల లింగయ్య, కొట్టం జంగయ్య, కాసర్ల అంజయ్య కొండల్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు,నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు మాట్లాడారు.కేసీఆర్ హామీలు ఎన్నికల ఓట్లకోసం కోసం ఆడుతున్న డ్రామాలని ఆరోపించారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధుఅని ప్రజలకు నెరవేరని హామీలను ఇచ్చి వాటిని పక్కన పెట్టి ప్రజలను మోసం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ వడ్డేబోయిన శ్రీనివాస్,మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నసీరొద్దీన్ బాబా, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గంధం శ్రీనివాస్,పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాన్యానాయక్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా సైదులు,మండల అధ్యక్షులు చిలకల వెంకన్న, మండల ప్రధానకార్యదర్శి పోట్ల శంకర్‌రావు, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు,దామరచర్ల మండలకన్వీనర్ పగిడి పాటి రాంరెడ్డి, రూపావత్ రమేష్‌నాయక్, లింగానాయక్, గర్దాస్ ప్రభాకర్, ఏచూరి అనంతరాములు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'నీరజ'లో స్పోర్ట్స్, మాతృభాషా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్‌నగర్ నీరజా హైస్కూల్‌లో మంగళవారం స్పోర్ట్స్, మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ మాట్లాడుతూ ఆటల వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.చిన్నప్పుడే ఆటలపై అసక్తి పెంచుకుంటే ఏ ఆటల్లోనైనా రాణించవచ్చని చెప్పారు.సెల్‌ఫోన్ ఎంత ఉపయోగమో అంత నష్టమూ ఉందన్నారు.సైబర్ క్రైమ్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ మాతృభాషా తెలుగు గురించి, దాని ప్రాదాన్యత గురించి తెలిపారు. ఆంగ్ల మీడియం ప్రాధాన్యతతో తెలుగుభాషపై ఆసక్తి తగ్గినప్పటికీ మాతృభాష నిత్య జీవితంలో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రమేశ్,వైస్‌ప్రిన్సిపాల్‌సైదయ్య,మట్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

మిర్యాలగూడ :జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయే తప్ప వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. నేడు మిర్యాలగూడకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ వస్తున్నందున అధిక సంఖ్యలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నక్క నగేష్, నాయకులు పల్లా వెంకటయ్య, నరేంద్ర గౌడ్, మురళియాదవ్, లింగయ్యయాదవ్, వీరయ్య, బొడ్డు వెంకన్న పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ 118వ జయంతి

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ 118వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. దేవరకొండ మున్సిఫ్ కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ రవీందర్ ,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పొట్ట చెన్నయ్య ,అధ్యక్షుడు ఎన్విటి ,కలిసి క్రీడా జ్యోతి వెలిగించి స్పోర్ట్స్ ర్యాలీ ప్రారంభించినారు, అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం వరకు క్రీడాకారులు ,కళాకారులు ,విద్యార్థులు కలిసి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడ ఎన్విటి, కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణకిషోర్, లీగల్ అడ్వయిజర్ ఉమా మహేష్,వైఎస్.కర్నాకర్, బత్తుల అమర్, పంతులాల్‌నాయక్, రాజకుమార్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పీజే సామ్సన్, హోటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజు, పాల్గొన్నారు.

'నకిరేకల్ నుండి బీఎస్పీ అభ్యర్థిని గెలిపించండి'

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలోని 5వ వార్డులో గడప గడపకు ఏనుగు గుర్తు కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గం నుండి బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మునిసిపల్ అధ్యక్షులు అవిరెండి ప్రశాంత్, మండల అడ్వైజర్ సినియర్ నాయకులు జిట్టా నర్సింహా రాజ్, అన్నమళ్ళ సైదులు, భీంపాక అజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీపీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు తిప్పర్తిలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, పీరయ్య, యాదయ్య, బిక్షం, సైదులు, నాగరాజు, ఖలీల్, చంద్రయ్య, చిట్టిమళ్ళ బిక్షం, అంజయ్య, కాసాని సైదులు, సుమేలు,



నర్సింహ, లింగయ్య, లచ్చయ్య, పరమేష్, సైదమ్మ, జానమ్మ, మరియమ్మ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షునిగా బట్టు వెంకన్న

నవతెలంగాణ-మర్రిగూడ

మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షునిగా మర్రిగూడ మండలకేంద్రానికి చెందిన బట్టు వెంకన్న నియమితులయ్యారు.మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.వి.లక్ష్మీ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించిన తెలంగాణ ప్రెసిడెంట్‌కు,నియామకానికి సహకరించిన స్టేట్ పీఆరీఓ బెజ్జాల యాదగిరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నాయకులు సుదీర్,నరేందర్ ఉన్నారన్నారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-మిర్యాలగూడ

:ఎన్నికల పోలింగ్ స్టేషనల పర్యవేక్షణల భాగంగా మంగళవారం మండలంలోని సుబ్బారెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాలను రెవెన్యూ డివిజనల్ అధికారి చెన్నయ్య సందర్శించి పాఠశాల పరిసరాలను, మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అభిన ందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయని ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ పాల్గొన్నారు.

నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌ను అదర్శ పురపాలికగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని అన్ని వీధుల్లో సీసీరోడ్లు, మురుగు కాల్వలు నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించమన్నట్లు తెలిపారు. అనంతరం కడపర్తి రోడ్డుకు చెందిన తన్నీరు కనకయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆ తరువాత జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కే రన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

బీఆర్ఎస్ లో చేరిక : నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగూరి నర్సింహ మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం గ్రామాల రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. మంగళవారం మండలంలోని ఊరుమడ్ల గ్రామంలో ప్రజలతో కలిసి ఆమె మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులకు సరైన సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో తరగతులకు హాజరుకాలేకపోతున్నారు. వెంటనే అన్ని రూట్లకు ఆర్టీసీ బస్సులను పునరుద్దరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు గ్యార శేఖర్,మండల అడ్వైజర్ జిట్టా నర్సింగ్ రాజ్, నాయకులు అన్నమళ్ళ సైదులు, భీంపాక సైదులు, బి ఎస్ పి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా మహాసభలు సెప్టెంబర్ 2 ,3, 4 తేదీల్లో సాగర్ నియోజకవర్గం హాలియాలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారం నరేష్,ఖమ్మంపాటి శంకర్ తెలిపారు. ఈ మహాసభలు విజయవంతం చేయాలని మంగళవారం దేవరకొండ పట్టణ కేంద్రంలో మహాసభల జిల్లా కరపత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో వచ్చి తొమ్మిదిన్నర ఏళ్ళు గడుస్తున్న కూడా ఇప్పటివరకు విద్యారంగానికి ముందంజలో అడుగు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది అన్నారు .జిల్లాలో అనేక సమస్యలు విద్యాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి అనేకసార్లు విన్నవించిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్, దేవేందర్, కుర్ర రాహుల్, దున్న రవి,చరణ్,శివకుమార్, శివాని, అంజలి,మనిషా,సానియా, రోజా,యమున,పావని,గోపి, మనోహర్,తరుణ్ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ బి. డానియల్ కుమార్ హెచ్చరించారు.మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 12 మందిలో ఐతరాజు కృష్ణా తండ్రి ముత్తయ్య కి మూడు రోజుల జైలు, ఓర్సు అంజయ్య తండ్రి యల్లయ్య, రాచకొండ శ్రీను తండ్రి సర్వయ్య కు రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా మిగిలిన 10 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 12 మందికి గాను 14,000 రూపాయల జరిమాన విధించారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

2వ ఏఎన్ఎంల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

14 రోజులుగా 2వ ఏఎన్ఎం లు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా లో జరుగుతున్న రెండోవ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె 14 వ రోజు కలక్టర్ కార్యాలయం ఎదుట నిరసనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన రెగ్యులర్ ఏఎన్ఎం, మొదటి ఏఎన్ఎం, 2వ ఏఎన్ఎం ఒకే రకమైన పని చేసినప్పుడు వేతనాలలో తేడాలు ఎందుకు ఇస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం పని చేస్తున్న ఏఎన్ఎం లను అందరిని బే షరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి. వెంకన్న, డివిజన్ కార్యదర్శి వి లెనిన్, 2వ ఏఎన్ఎం ల యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, పద్మ,నాగమణి,హరిత, గీతరాని,సరిత, అన్నపూర్ణ,శోభ, అండాలు, సౌజన్య, పద్మ, సలోని, అందమ్మ, భవానీ ,విద్య ,తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో ప్రభుత్వ విఫలం

నవతెలంగాణ-మునుగోడు

బీఆర్ఎస్ పార్టీ సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గం ఇన్‌చార్జీ జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం ప్రభుత్వ హామీలు. బీఆర్ఎస్ మేనిఫెస్టో అమలు చేయడంలో వైఫల్యం చెందిందని టిడిపి నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తాహాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ రైతులకు, నిరు ద్యోగులకు, మహిళలకు, మైనారి టీలకు, గిరిజనులకు, దళితులకు అన్ని వర్గాల వర్గాలకుప్రజలకు హామీలు ఇచ్చి అమలు పరచలేదన్నారు . పేదలకు డబుల్ బెడ్ రూమ్ కట్టించడంలో స్థలాలు ఉన్నవారికి ఆరు లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేసిందని విమర్శించారు మహిళలకు ఇస్తానన్న వడ్డీ రాయితీపై ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో. పార్లమెంటు పార్టీ ప్రధాన కార్యదర్శి మాక్కేన అప్పారావు , గట్టుప్పాల్ మండల పార్టీ అధ్యక్షుడు నెట్టు శ్రీకాంత్, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి కొలను వేణుగోపాల్ రెడ్డి , మండల నాయకులు మోగుదాల లక్ష్మీనారాయణ , పొడపంగి సైదులు , ఇటుకల పటి ఆరోగ్యం, పందుల నరసింహ , కొమ్మినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరి పంట పొలాలు సందర్శన

నవతెలంగాణ-చండూర్

మండలంలోని శీర్దపల్లి గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి మల్లేష్ పత్తి, వరి పంట పొలాలను సందర్శించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో పత్తి పంటలో నీటి ఎద్దడి ఉన్నందున 5%యూరియా పిచికారీ చేసుకోవాలని, పత్తి లో రసం పీల్చే పురుగులకి గాను ఎసిఫేట్ మందును పిచికారీ చేసుకోవాలని,స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు క్రాప్ దర్పన్ యాప్ ని ఇన్స్టాల్ చేసుకోని యాప్ లో ఉండే తెగుళ్లు, చీడపీ డలలను గుర్తించి నివారణకు సంబందించి పురుగు మందులను ఈ యొక్క యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ఈ యాప్ ఉపయోగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, రైతు బందు సమితి గ్రామ అధ్యక్షులు సిద్దగోని నగేష్ బొల్లం శ్యామ్ సుందర్ రైతులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడతాం

నవతెలంగాణ-మోత్కూర్

జర్నలిస్టుల హక్కులు, సమస్యల సాధన కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే హెచ్ -143 యాదాద్రి జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్ -143) మోత్కూర్, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల సర్వసభ్య సమావేశం మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జిల్లా కమిటీ సభ్యుడు పంగ నర్సింగరావు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కోసం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో మాట్లాడుతున్నామని, అందుకు సంబంధించి ఇప్పటికే కలెక్టర్ నుంచి తగిన ప్రొసీడింగ్ కాపీ కూడా తీసుకున్నామన్నారు. జిల్లాలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర నాయకత్వం మంత్రి జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారని తెలిపారు. అనంతరం ఆయా మండలాల నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు కందుల శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె ఇర్ఫాన్, ఈదునూరి కృష్ణ, ఆవుల సురేందర్, ఎలిమినేటి నగేష్, పాండు, పెండెం సత్యపాల్, పందుల నరేష్, సిరిపురం దశరథ, కూరెళ్ల వెంకటేష్, వారాల రాకేష్, అవిశెట్టి యాదగిరి, కూరెళ్ల విష్ణు, కడియం నాగయ్య, చిన్నం వెంకన్న, గోపాల్దాస్ సాయి, జి.స్వామి, యాసీన్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి స్కూల్ బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, స్కూల్ బస్సుల్లో 56 మంది విద్యార్థులు ప్రయాణించాల్సిన బస్సుల్లో 93 మందిని ఎక్కించుకొని ప్రయాణం చేస్తున్నారని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టానుసారంగా పిల్లలను బస్సుల్లో ఎక్కించుకొని బస్ కెపాసిటీకి మించి పిల్లలను కూర్చోపెడుతూ చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. సిరిపురం గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలు నెలవుని ఉన్నాయని, ఉపాధ్యాయుల కొరత చాలా ఉందన్నారు. నైట్ వాచ్మెన్, అటెండర్ అక్కడ లేరన్నారు. పాఠశాలలు భయంకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని డీఈవో దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఇలాగే ప్రవేట్ యాజమాన్యం వారు ఇష్టానుసారంగా నడిపిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, ఈ సమస్యల విద్యార్థుల సమస్యల పైన టిఎస్ఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మా మహేందర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరులోని పాఠశాలలు, కాలేజీల్లో చదువుకోడానికి గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎస్ యూత్ మండల నాయకులు పల్లవ్ లెవి, రాంచరణ్, కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులతో సమావేశంనిర్వహించి గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు బస్సులు నడపకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు పాఠశాలలు, కాలేజీలకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,సమయానికి రాలేక క్లాసులు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెల్దేవి, కొరటికల్, ఆలేరు,పాలడుగుతో పాటు ఇతర గ్రామాలకు నడిచే బస్సులను నడపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, గత సంవత్సరం రద్దయిన బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

అర్హులకు ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ -రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు లక్షల ఆర్థిక సాయం అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ లాల్ బాహదూర్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి, ఇస్తామని ప్రకటించిన పేద, మధ్యతరగతి వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరి భాగవంతం, రచ్చ యాదగిరి, కళ్యాణ్ రామ్, చందర్, గంగాపురం వెంకటయ్య, ఏనుతల రమేష్, కళ్లెం దశరథ, కాడయ్య, విసం గాలయ్య, ఎస్ ఎన్ చారి, కడమంచి జగన్నాథం, చల్ల యాదగిరి, మేడి మధు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి లో మైనారిటీస్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా సామగ్రి ,స్కూల్ బ్యాగ్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి. కఠోర శ్రమ, నిజమైన అంకితభావంతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్య వేత్త నిరంజన్ రెడ్డి, జబీల్ పుర మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ మీరాన్ చౌదరి, వైఎస్ఆర్ టీపీ జిల్లా అధ్యక్షుడు అతర్ ,మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య కమిటీ సభ్యులు సయ్యద్ ఇఫ్తెకార్ ఫాహీం,సయ్యద్ జావేద్ ఖాద్రీ, రఫీయుద్దీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్చేస్తూ టీడీపీ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి నోట్లు, సీట్ల మీద ఉన్న ప్రేమ ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులు, గిరిజనులు, దళితులు, మైనార్టీలు, నిరుద్యోగులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి అమలుపర్చలేదని విమర్శించారు. అపంతరం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, మండల అధ్యక్షులు ఎమ్.డి.హన్మాబాయి, నాయకులు సిలివేరు నర్సింహ, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నల్ల పర్వతాలుయాదవ్, గట్టుప్పల్ మండల అధ్యక్షులు మెట్టు శ్రీకాంత్, గుమ్మడి అంజిరెడ్డి, మాదగోని అశోక్గౌడ్, తొర్పునూరి శ్రీనివాస్గౌడ్, కొలను వేణుగోపాల్రెడ్డి, ఎమ్.డి.వహీద్, వర్కాల వెంకటేశ్, నర్సింహ, బిక్షపతి, కృష్ణ పాల్గొన్నారు.

సంస్థాన్నారాయణపురం : ఇంటి నిర్మాణానికి



ఖాళీ స్థలం ఉన్న పేదలందరికి రూ.6లక్షలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ మాట్లాడారు. ప్రజల డబ్బులతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పెంచలేన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ పార్టీనాయకులు అవ్వారి సుబ్బారావు, బొల్లెపల్లి భగవంతయ్య,ముత్యాల బిక్షపతి,తండ వెంకటేశం, నీళ్ల రాములు, నీల జంగయ్య, వావిళ్ల సత్తయ్య,సామ రాంరెడ్డి, బొడిగె నరసింహ, బొడ్డుపల్లి అంజయ్య, పానుగంటి సుబ్బారావు,అందె బజార్, మహేష్ , వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మోత్కూరు : బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఆకారపు రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రాంప్రసాద్ కు వినతిపత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలోటీడీపీ భువనగిరి పార్లమెంట్ ప్రధానకార్యదర్శి సూదగాని పాండు, మండల, పట్టణ అధ్యక్షులు దామరోజు సత్యనారాయణ చారి, ఎండి.గాలిబ్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, నాయకులు వర్రె లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : గ్రామాలలో దళిత బంధు, బిసి రుణాలకు సంబంధించిన అర్హులైన లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరుతూ మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ మన్నే సంజీవ రావు, ఆలేరు కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య, తుర్కపల్లి మండల అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల నాయకులు మచ్చ నరసింహ గౌడ్, చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, సీసా రాజు గౌడ్, కళ్లెం బాబూరావు గౌడ్ , పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు మీసాల నరసింహపాల్గొన్నారు.



ధ్యాన్ చంద్ నేటి క్రీడాకారులకు స్ఫూర్తి ప్రదాత

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

క్రీడారంగంలో మన దేశ ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లిన ప్రఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ నేటి క్రీడాకారులకు స్ఫూర్తి ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ అన్నారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా మంగళవారం ఎన్జీఆర్ ఇండోర్ స్టేడియం లో చలో మైదాన్ పేరిట జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడా కారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడలతో స్నేహభావం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని చెప్పారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు క్రీడా మైదానాలను వినియోగించుకుని ఆయా క్రీడల్లో ప్రతిభ పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా చెస్, హాకీ, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా కారులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,ఆర్డిఓ రవి,డిఈఓ బిక్షపతి,రిటైర్డ్ ఐ. ఎ.ఎస్.అధికారి చొల్లేటి ప్రభాకర్,తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్ క్రీడాకారుడే కాదు గొప్ప దేశభక్తుడు

- నివాళులర్పించిన ఎమ్మెల్యే కంచర్ల

ధ్యాన్ చంద్ క్రీడాకారుడే కాదు గొప్ప దేశభక్తుడని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ సంస్థలు, ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత హాకీ క్రీడను ప్రపంచవ్యాప్తం చేసిన ట్రిబుల్ ఒలంపియన్ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు ఆగస్టు 29 ని నేషనల్ స్పోర్ట్స్ డేగా ప్రభుత్వం జరుపటం అత్యంత సముచితమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి వి రావు,చెన్నయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, పులిజాల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్ రెడ్డి, రామకృష్ణ, ఎండి అజీజ్ షరీఫ్, జంగయ్య, అరుల్ రాజ్, ముద్దం నరసింహ, భారతీయ శ్రీనివాస్ రెడ్డి, హలియా పబ్లిక్ స్కూల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోనిపాము కుంట గ్రామానికి చెందిన మాచర్ల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నెమిల మహేందర్ గౌడ్, రంగ నరేష్, బత్తిని పాండు, విట్టల్ నాయక్, రంగ పాండు, రాంజీ నాయక్ పాల్గొన్నారు.

భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి

మోత్కూరు:తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి అని, తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారంమోత్కూరు చెరువు కట్ట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకితీసుకువచ్చిన మూల పురుషుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, బొడ్డుపల్లి సతీష్, ఎస్.రవి, టి.నర్సింహ, ఎ.యాదయ్య, పి.మల్లయ్య, బి.నరేష్, ఇ.భాస్కర్, డి.శ్రీను, పి.నర్సింహ, వై.స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న, ఒకసారి ఆశీర్వదించండి, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి , ఆలేర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం జంగాల కాలనీ నుండి మెయిన్ రోడ్డులో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను. బీర్ల ఐలయ్య ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి,ఆలేరు పట్టణ అభివృద్ధికి, గొంగిడి సునీత ,మహేందర్ రెడ్డి చేసిందేమీ లేదన్నారు. ఆలేరు పట్టణాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలేరు ఎంపీపీలు బీర శ్రీశైలం, గంధమల అశోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. ఎజాజ్, నాయకులు ఎగిరి యాదగిరి పోరాల సతీష్ కుమార్, ఉపలయ్య, బాబా , శ్రీకాంత్ , ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

నవ తెలంగాణ-మోత్కూరు

యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి కోరారు. ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 4న టీఎస్ యూటీఎఫ్, పీఆర్ టీయూటీఎస్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మోత్కూరులో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రక్తం కొరతతో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తం కొరతను అధిగమించడానికి రక్తదానం చేయడం ఒక్కటే మార్గమని, అందుకు యువత, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, పీఆర్ టీయూటీఎస్ సంఘాల అధ్యక్షులు ఎ.సత్తయ్య, గాదె వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ మోత్కూరుశాఖ అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, టి.ఉప్పలయ్య, జి.శ్రీనివాస్, నర్సయ్య, చేపూరి అనిల్, ప్రసాద్, బుగ్గయ్య, సుబ్రమణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.